వారం ఆదివారం వార్త మేగజైన్

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

వార్త న్యూస్ యాప్

డౌన్లోడ్ చేసుకోండి

DOWNLOAD

: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

16-09-2025,మంగళవారం



## రెండు తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు

**హైదరాబాద్,సెప్టెంబర్16:**బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వల్ల తెలుగు రాష్ట్రాల్లో మరోసారి వర్షాలు మోస్తరుగా కురుస్తున్నాయి.పలుజిల్లాల్లో కుండ పోతవర్షాలతో వాగులు,వంకలు పొంగిపొర్లుతున్నాయి.తాత్కాలికంగా రాకపోకలునిలిచిపోయిన పరిస్థితులు ఏర్పడ్డాయి.అల్పపీడనం బలహీనపడినప్పటికీ వర్షాల ప్రభావం కొనసాగుతోంది.హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపిన ప్రకారం,ప్రస్తుతం అల్పపీడనం బలహీనపడినా,దీని ప్రభావం ఇంకా కొనసాగుతోంది.ఇది తూర్పు తెలంగాణకు దగ్గరలోని విదర్భ ప్రాంతంలో ఉపరితల ఆవర్తనంగా మారింది. సముద్ర మట్టానికి సుమారు 3.1 కిలోమీటర్ల ఎత్తు వరకు ఈ ఆవర్తనం వ్యాపించింది. ఇది నైరుతి దిశగా క్రమంగా సాగుతోంది.తెలంగాణలో భారీ వర్షాలకు అవకాశం వాతావరణ శాఖ ప్రకారం, మంగళవారం (సెప్టెంబర్ 16) మరియు బుధవారం (సెప్టెంబర్17)రోజుల్లో తెలంగాణలో పలుచోట్ల భారీవర్షాలు పడేఅవకాశం ఉంది.మంగళవారం వర్షాలు పడేప్రాంతాలు:ఆదిలాబాద్,నిర్మల్,వికారాబాద్,సంగారెడ్డి,మెదక్,కామారెడ్డి, మహబూబ్‌నగర్, నారాయణపేట బుధవారంవర్షాలకు గురయ్యేజిల్లాలు:సిద్దిపేట,రంగారెడ్డి,వికారాబాద్,సంగారెడ్డి,మెదక్,మహబూబ్‌నగర్,నాగర్‌కర్నూల్,వనపర్తి,నారాయణపేట,జోగులాంబ గద్వాల ఈ రెండు రోజులు తెలంగాణలోని అన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 40 కి.మీ.వేగంతో ఈదురు గాలులతో >>2

# నేటి అర్ధరాత్రి నుంచి ఆరోగ్యశ్రీ, ఈహెచ్‌ఎస్ సేవలు బంద్

.ప్రభుత్వం చెల్లించాల్సిన మొత్తాలు 1,200 కోట్ల నుంచి 1,400 కోట్ల వరకూ ఉన్నాయి.

.ప్రభుత్వ ఆస్పత్రులకు 550 కోట్లు చెల్లించాల్సి ఉంది

.చెల్లింపులు లేక సేవలు ఆపాలని ఆస్పత్రుల నిర్ణయం




**హైదరాబాద్,సెప్టెంబర్16:** తెలంగాణలో వేలాదిమంది పేదప్రజలకు జీవనాధారంగా ఉన్న ఆరోగ్యశ్రీ, ఈహెచ్‌ఎస్ వైద్య సేవలు నేటి అర్ధరాత్రి నుంచి నిలిచిపోనున్నట్లు నెట్‌వర్క్ ఆస్పత్రుల అసోసియేషన్ అధికారికంగా ప్రకటించింది.ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోవడంతో ఆస్పత్రులు ఈ నిర్ణయానికి వచ్చాయని వెల్లడించారు.చెల్లింపులు లేక సేవలు ఆపాలని ఆస్పత్రుల నిర్ణయం ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రుల అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ రాకేశ్ తెలిపిన ప్రకారం,గత ఏడాది నుంచి ఆరోగ్యశ్రీ,18 నెలలుగా ఈహెచ్‌ఎస్ బిల్లులు ప్రభుత్వం చెల్లించకపోవడంతో ఆస్పత్రులు ఆర్థికంగా కుదేలయ్యాయి.ఆస్పత్రుల నిర్వహణ ఖర్చులు భరించలేని స్థితికి చేరడంతో వైద్య సేవల బంద్ తప్పనిసరి అయిందని చెప్పారు.బకాయిల పరిమాణం -వాదనల తేడాలు ఆస్పత్రుల లెక్కల ప్రకారం ప్రభుత్వం చెల్లించాల్సిన మొత్తాలు1,200కోట్ల నుంచి 1,400కోట్ల వరకూ ఉన్నాయని పేర్కొంటున్నారు.కానీ ఆరోగ్యశ్రీ ట్రస్టు వర్గాలు మాత్రం ప్రైవేట్ ఆస్పత్రులకు530 కోట్లు, ప్రభుత్వ ఆస్పత్రులకు 550 కోట్లు చెల్లించాల్సి ఉందని, మొత్తం బకాయిలు 1,100 కోట్లలోపే ఉన్నాయని చెబుతున్నాయి.సమస్య పరిష్కారానికి విఫలయత్నాలు గత నెల (ఆగస్టు 21)న ఆస్పత్రులు సెప్టెంబర్ 1నుంచి సేవలు నిలిపేస్తామని ప్రభుత్వంకు లేఖ రాశాయి.ప్రభుత్వం వెంటనే స్పందించి ఆగస్టు30న చర్చలు జరిపింది.కొంత మొత్తాన్ని విడుదల >>2



## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు గుడ్ న్యూస్

**హైదరాబాద్,సెప్టెంబర్16:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద గృహ నిర్మాణానికి అవసరమయ్యే ఇసుకను తక్కువ ధరకుఅందించే ముఖ్యమైన నిర్ణయంతీసుకుంది. ఈచర్య ద్వారా లబ్ధిదారుల పై ఆర్థికభారం గణనీయంగా తగ్గుతుందని అధికారులుతెలియజేశారు.ఈ ఆదేశాలతో పాటు,సంగారెడ్డి జిల్లాలో అందోలు మరియు నారాయణఖేడ్ నియోజ కవర్గాలలో ఇసుకను సరసమైన ధరలో లభించేలా ప్రత్యేకఇసుకబజార్లు ఏర్పాటుచేయడం ప్రారంభించారు. సంగారెడ్డి,జహీరాబాద్,పటాన్చెరువు వంటి ఇతరప్రాంతాలలో కూడా త్వరలోనేఇలాంటి బజార్లు ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు రూపొందించబడ్డాయి. లబ్ధిదారులకు గణనీయమైనఆర్థిక సహాయం ఈపథకం యొక్కప్రయోజనాన్ని ఒకఉదాహరణ ద్వారాస్పష్టంగా అర్థం చేసుకోవచ్చు.సాధారణ బాహ్యామార్కెట్లో, అందోలు ప్రాంతంలో ఇసుకటన్నుకు రూ.3,100 మరియు నారాయణఖేడ్‌లోరూ.2,600 >>2



## 2026 మార్చి నాటికి 2.93 లక్షల సౌర విద్యుత్తు

**విజయవాడ,సెప్టెంబర్16:**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యుత్‌రంగంలో కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. రాబోయే సంవత్సరాల్లో పెరుగుతున్న విద్యుత్ అవసరాలను తీర్చేందుకు రాష్ట్రంతగిన చర్యలు చేపడుతోందని సీఎస్,ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వెల్లడించారు.2026 మార్చి నాటికి 2.93 లక్షల వ్యవసాయ పంప్‌సెట్లను సోలార్ ఆధారంగా మార్చే ప్రణాళిక సిద్ధమైందని ఆయన తెలిపారు.పెరుగుతున్న విద్యుత్ డిమాండ్అక్టోబర్ 2025 నుంచి మార్చి 2026 వరకు రాష్ట్రంలో 12,762 మెగావాట్ల పీక్ లోడ్ ఉండొచ్చని అంచనా.రోజువారీ డిమాండ్ 207నుంచి 250 గిగావాట్ల వరకు ఉంటుందని అధికారులుచెబుతున్నారు.సెప్టెంబర్10,2025న 12,527 మెగావాట్ల పీక్ డిమాండ్ నమోదు కాగా,గత సంవత్సరం తో పోలిస్తే నెలవారీ డిమాండ్ 15 పెరిగిందనివివరించారు.సబ్సిడీలు మరియు ఉచిత విద్యుత్‌ముఖ్యమైన మేనిఫెస్టో హామీలన్నీ విజయ వంతంగా అమల వుతున్నాయని ప్రభుత్వం స్పష్టం చేసింది.ధోబీ ఘాట్లకు ఉచిత విద్యుత్‌పవర్‌లూమ్స్ కు నెలకు 500 యూనిట్ల వరకు ఉచితంహ్యాండ్లూమ్స్ >>2

## ఎంజీబీఎస్‌లో కొత్త పాస్‌పోర్ట్ కార్యాలయం




**హైదరాబాద్,సెప్టెంబర్16:** నగరవాసులకు పాస్‌పోర్ట్ సేవలను మరింత సులభతరం చేసేందుకు అధికారులు కీలకనిర్ణయం తీసుకున్నారు. హైదరాబాద్‌లోని మహాత్మాగాంధీ బస్‌స్టేషన్(ఎంజీబీఎస్)మెట్రోస్టేషన్‌లో కొత్తగా ఒకపాస్‌పోర్ట్ సేవా కేంద్రాన్ని (పీఎస్‌కే)ఏర్పాటు చేశారు. తెలంగాణ రవాణాశాఖ మంత్రిపొన్నం ప్రభాకర్ మంగళవారం ఈ కేంద్రాన్ని లాంఛనంగా ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు.పీఎస్‌కేల చిరునామాలు మార్పు ఇంతకు ముందు అమీర్‌పేటలోని ఆదిత్యట్రేడ్ సెంటర్‌లో ఉన్న పాస్‌పోర్ట్ సేవా కేంద్రాన్ని ఇప్పుడు ఎంజీబీఎస్ మెట్రోస్టేషన్‌కు పూర్తిగా తరలించారు. అదేవిధంగా,టోలీచౌకీ షేక్‌పేట్‌లోని ఆనంద్ సిలికాన్ చిప్‌భవనంలో పనిచేస్తున్నమరోకేంద్రాన్ని >>2

# మరో రూ.35 వేల కోట్ల రుణం రిజర్వ్ బ్యాంక్ అనుమతి కోసం సర్కార్




**హైదరాబాద్,సెప్టెంబర్16:** రుణాలకు సంబంధించిన విషయంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.అభివృద్ధి పనుల్లో మరింత వేగం పెంచేందుకు రాష్ట్ర సర్కార్ సిద్ధమైంది.ఇందు కోసం రూ.35వేల కోట్ల మేర రుణాలను తీసుకోవాలని నిర్ణయించింది.ఈ రుణం నిమిత్తం రిజర్వ్ బ్యాంక్‌కు ప్రతిపాదనలు పెట్టి వాటికి అందుకు అనుమతి కోరింది.రుణ వినియోగం ఈ రుణంలోయంగ్ ఇండియా స్కూల్స్‌కోసం 35వేలకోట్లు ఖర్చు చేయనుంది. వెయ్యి కోట్లను సాధారణ ఖర్చుల కోసం,మూసీ సుందరీకరణ కోసం 4వేల 100 కోట్లు కావాలని ఈ ప్రతిపాదనల్లో పేర్కొంది. అలాగే యంగ్ ఇండియా స్కూల్స్ కోసం 30వేల కోట్లు కావాలని ఆర్బీఐ దృష్టికి తీసుకెళ్లింది. ఈ కొత్త అప్పుతో ఇప్పటివరకు కాంగ్రెస్ సర్కార్ చేసిన అప్పు 2లక్షల 34వేల 500 కోట్లకు చేరింది. రేవంత్ సర్కార్ 21 నెలల్లోనే అప్పు ఇంతకు చేరుతోంది. జూలై 31 నాటికి, రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న రుణాలు రూ.24,669.88 కోట్లుగా ఉండగా, వార్షిక అంచనా బడ్జెట్లో మొత్తం రూ.54 వేల కోట్లు సేకరించనున్నట్లు పేర్కొంది.ఆదాయ వనరులు తగ్గుముఖం రోజు రోజుకు సర్కార్ ఖజానాకు ఆదాయం తగ్గుతూ వస్తోంది.రాష్ట్ర ఖజానాకు ప్రధాన ఆదాయ వనరులైన జీఎస్టీ,ల్యాండ్ రెవెన్యూ,స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్,సేల్ టాక్స్,ఎక్సైజ్ ఆదాయం గడిచిన నాలుగు నెలల్లో పెరగకపోగా తగ్గుతూ వస్తుండటం సర్కార్కు మరింత గుదిబండగా మారింది.గతేడాది కంటే ఈ ఏడాది జీఎస్టీలో 3శాతం,సేల్స్‌ట్యాక్స్ 2శాతం,స్టేట్ ఎక్సైజ్ పన్నులో 2.50 శాతం,ల్యాండ్ రెవెన్యూ ఆదాయం 2.3 శాతం తగ్గింది.ఖజానాస్థితి మరోవైపుఅప్పులు మాత్రం ఈనాలుగు నెలల్లో 45 శాతం రుణాలు చేసింది. ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుంచి జూలై వరకు నాలుగు నెలలకు రాష్ట్ర ఖజానాకు 74,955 కోట్ల రూపాయల మేర ఆదాయం సమకూరింది.ఇదే సమయంలో రాష్ట్రప్రభుత్వం కొత్తగారుణాలురూ.24,670 కోట్లు తీసుకుంది.ఇక రుణాల నిమిత్తం వడ్డీ చెల్లింపుల కింద రూ.9,355 కోట్లు ఖర్చు చేసింది.ఖర్చుల విభజన ప్రభుత్వం జూలై నాటికి రూ.68,823 కోట్లు లేదా వార్షిక కేటాయింపులో 26.1శాతం ఖర్చుచేసింది. రెవెన్యూ వ్యయం ఒక్కటే రూ.62,835 కోట్లు ఖర్చయింది.జీతాలు,పెన్షన్లు,సబ్సిడీలు మరియు వడ్డీ చెల్లింపుల ద్వారా హూయి జరిగింది. రూ.36,504.45 కోట్ల వార్షిక లక్ష్యంలో 16.4 శాతంఅంటే రూ.5,988 కోట్ల మాత్రమే ఉన్న పేలవమైన మూలధన వ్యయం ఆందోళనకరంగానే ఉంది.గత ఏడాది ఇదే కాలానికి 22.77 శాతంగా ఉన్న రాష్ట్రం,ఇప్పటివరకు రుణాలు మరియు అప్పులు వార్షిక రుణ పరిమితిలో 45.7 శాతానికి చేరుకున్నాయి.ఈ పరిస్థితుల్లో అభివృద్ధి పనుల కోసం మరో 35 వేల కోట్ల రూపాయల మేర రుణం చేయాల్సిన తప్పనిసరి పరిస్థితులు ఏర్పాడ్డాయి.

## వీధిదీపాలు సర్పంచ్లకే నిర్వహణ బాధ్యత వారికే అప్పగింత



**హైదరాబాద్,సెప్టెంబర్16:**రాష్ట్రమంతటా ఎల్ఈడీ వీధి దీపాలపై పక్కాగా పర్యవేక్షణ ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.అన్నిగ్రామాల్లో వీధిదీపాల ఏర్పాటు, వాటి నిర్వహణ బాధ్యతలను సర్పంచులకే అప్పగించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. గ్రామాల్లో అవసరమైనన్ని కొత్తఎస్ ఈడీ లైట్లను అమర్చటంతోపాటు వాటిని సమర్థంగా నిర్వహించేనిర్వహణ అధికారం గ్రామపంచాయతీలపరిధిలోనే ఉండాల నిస్పష్టం చేశారు.గ్రామాల్లో ఇప్పటికే అందుబాటులోఉన్న ఎస్ఈడీ లైట్లు వెలుగుతున్నాయా లేదా, కొత్తగాఎన్ని అవసరమున్నాయో పక్కాగా అంచనా వేయాలని,ప్రతిపోల్ సర్వే చేయాలని పంచాయతీ రాజ్‌శాఖ అధికారులను ఆదేశించారు.ఎంపీడీవో పర్యవేక్షణలో గ్రామాల ఎస్ఈడీ డ్యాష్ బోర్డు రాత్రిపూట ఎల్ఈడీ లైట్లు పనిచేయటంతో పాటు పగటిపూట దుర్వినియోగం కాకుండా పర్యవేక్షణ ఉండాలని,అన్ని గ్రామాల ఎస్ఈడీ డ్యాష్ బోర్డు మండల స్థాయిలో ఎంపీడీవో పర్యవేక్షణలో ఉండాలని చెప్పారు. జిల్లాలో అడిషనల్ కలెక్టర్కు ఈ బాధ్యతలు అప్పగించాలన్నారు.రాష్ట్రంలోని అన్ని గ్రామాల పరిధిలో 16.16 లక్షల ఎస్ఈడీ లైట్లున్నాయని,వరంగల్,నల్గొండ,జనగాం,నారాయణపేట జిల్లాల్లో ఎస్ఈడీ లైట్ల కాంట్రాక్టు ఏజెన్సీ ఆధ్వర్యంలో ఉందని అధికారులు సీఎంకు వివరించారు.అన్ని గ్రామాల్లో సర్పంచులకేవీటిని అప్పగిస్తే.. లైట్ల నిర్వహణ,విద్యుత్తు దుర్వినియోగం కాకుండా అడ్డుకట్ట పడుతుందనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి.సోమవారంఇంటగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్లో మున్సిపల్ పంచాయతీ రాజ్, జీహెచ్‌ఎంసీ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలోఅన్ని ఎస్ఈడీ లైట్లను హైద రాబాద్లోని కమాండ్ కంట్రోల్ సెంటర్తో అనుసంధానం చేయాలని ముఖ్యమంత్రిఆదేశించారు.జీహెచ్‌ఎంసీ పరిధిలో ఉన్న5.50 లక్షల ఎల్ఈడీలైట్లు ఉన్నాయని, అవుటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న కోర్ అర్బన్ సిటీని కూడా కలిపితే మొత్తం 7.50 లక్షల లైట్లు అవసరమవుతాయని మున్సిపల్ శాఖ >>2

## సంక్షేమం అంటే దానం కాదు సాధికారతకు మార్గం



**విజయవాడ,సెప్టెంబర్16:**సంక్షేమం అంటేపేదలకు చేసే దానం కాదు వారి అభివృద్ధికి,సాధికారతకు మార్గం అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు.ఆర్థిక అసమానతలు తగ్గించేందుకు అన్ని మార్గాలను వినియోగించుకుందామని చెప్పారు.శుక్రవారం రాష్ట్రసచివాలయంలోని ఐదో బ్లాకులో జరిగిన తొలిరోజు కలెక్టర్ల కాన్ఫరెన్సులో భాగంగా ప్రభుత్వ ఫ్లాగ్ షిప్ ప్రోగ్రామ్లు,సూపర్ సిక్స్ పథకాల అమలు,డ్వాక్రా, మెప్మా గ్రూపుల పనితీరు వంటి అంశాలపై సీఎం చంద్రబాబు సమీక్షించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది.అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నాం సంక్షేమం అభివృద్ధిరంగాలకు సమతూకంగా నిధులు ఖర్చు చేస్తున్నాం.మూలధన వ్యయం కూడా చేస్తూ అభివృద్ధిదిశగా అడుగులువేస్తున్నాం.ఇచ్చిన మాట ప్రకారం అన్నదాత సుఖీభవ పథకం,తల్లికి వందనం అందరికీ అందించాం.లబ్దిదారులకు సాయంఅందే విషయంలో తలెత్తేచిన్నచిన్న లోటుపాట్లను కలెక్టర్లు సరిదిద్దాలి.మెగా డీఎస్సీ ద్వారా యువతకు16,347 ఉద్యోగాలువచ్చాయి.ఇప్పటికే 6వేలకు పైగా పోలీసువిభాగంలోఉద్యోగాలిచ్చాం. ప్రభుత్వ విభాగాల్లో ఖాళీలను గుర్తించిభర్తీచేస్తాం. గిరిజన యువతకే ఉద్యోగాలు ఇచ్చేలాఏజెన్సీ ప్రాంతాల్లో స్థానిక గిరిజన యువతకే ఉద్యోగాలు ఇచ్చేలా ఉన్న జీవో3ను సుప్రీం కోర్టురద్దు >>2

# ఏపీలో అదనంగా 185 వైద్యసేవలు



**విజయవాడ,సెప్టెంబర్16:** రాష్ట్రప్రభుత్వం ఇటీవల ఆమోదించిన మిశ్రమ (హైబ్రిడ్)విధానంలో అందరికీ ఆరోగ్యబీమా పథకం అమల్లో ప్రభుత్వా సుపత్రుల పాత్రనుపెంచారు.ఈదిశగా 155 రకాల వైద్యసేవలను ప్రభుత్వా సుపత్రులకు అదనంగా రాష్ట్రప్రభుత్వం కేటాయించింది.దీంతో ప్రభుత్వాసు పత్రులకు ప్రస్తుతంరిజర్వ్ చేసిన 169రకాల సేవలతో నూతన విధానంలో మొత్తం 324రకాల వైద్యసేవలను ప్రభుత్వాసుపత్రుల ద్వారాప్రజలకు లభిస్తాయి.ఈ మేరకు జిల్లా కలెక్టర్లుల సదస్సులో ఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.ప్రస్తుతం డా.యన్.టి.ఆర్ వైద్య సేవా ట్రస్టు ద్వారా అందించబడుతూ అత్యంత అరుదుగా లబ్దిదారులు వాడుకుంటున్న 197 రకాల వైద్యసేవలకు ట్రస్టు ద్వారా ఉచితంగా సేవలందించబడతాయి.ప్యాకేజీ విలువ కలిగిన పలురకాల వైద్యసేవలనుప్రస్తుతం డా.యన్.టి.ఆర్ వైద్యసేవ కింద లబ్దిదారులకు ఉచితంగా అందించబడుతున్న వైద్యసేవలు,కొత్త మిశ్రమ (హైబ్రిడ్)విధానం కింద వాటిని క్రమబద్ధీకరించిన వైనాన్ని వైద్యారోగ్య శాఖామంత్రి సత్య కుమార్ యాదవ్ సమీక్షించారు.ఆరోగ్య శ్రీ కింద ప్రజలకు అందించబడే వైద్యసేవలను పెంచిచూపటానికి,చికిత్సలో సారూప్యతతో పాటు ఒకేరకం ప్యాకేజీ విలువ కలిగిన పలురకాల వైద్యసేవలను విడివిడిగా చూపటంతో మొత్తం సేవల సంఖ్య 3,257 కు పెరిగినట్లు అధికారులు వివరించారు. అటువంటి సారూప్యత కలిగిన సేవలను వివిధ విస్తృత కేటగిరీలుగా వర్గీకరించటంతో సేవల సంఖ్య 186 మేరకు తగ్గినట్లు అధికారులుతెలిపారు.సేవలుగా క్రమబద్ధీ కరించినట్లు అధికారులు వెల్లడించారు ప్రభుత్వాసుపత్రులకు కేటాయించిన 324 సేవలు, అరుదుగా వాడుకోబడుతున్న 197 సేవలు మినహాయించగా,మిగిలిన 2,736 సేవలను 2,550 సేవలుగా క్రమబద్ధీకరించినట్లు అధికారులు వెల్లడించారు.ఈ 2,550 సేవలకు నూతన పథకం అమలుకు ఎంపిక కానున్న ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా చెల్లింపులు జరుగుతాయి.ఈ రీతిన ప్రస్తుతం ప్రజలకు అందించబడుతున్న 3,257 వైద్య సేవలను నూతన బీమా పథకంలో లబ్దిదారులకు అందిస్తామని మంత్రి సత్య కుమార్ యాదవ్ స్పష్టం చేశారు.ఆరోగ్య శ్రీ పథకంలో అందించబడిన వైద్యసేవల సంఖ్యను ఎక్కువగా చేసి చూపటానికి గతప్రభుత్వం అనుసరించినవిధానాన్ని వైద్యులు మంత్రికి వివరించారు.డెంగీ,టైఫాయిడ్, పారాటైఫాయిడ్ జ్వరాల చికిత్స విధానం,ప్యాకేజీ విలువలు ఒకటే అయినా >>2



## బ్రహ్మోత్సవాల్లో రోజువారీగా 2లక్షల మంది భక్తులకు వాహనసేవలు

**తిరుమల,సెప్టెంబర్16:**జిల్లా యంత్రాంగంతో టిటిడి అదనపు వెంకయ్య చౌదరి, తిరుమల:ఏడుకొండల వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో రోజుకు 2లక్షలమంది భక్తులు ఆలయ మాఢవీధుల్లోని గ్యాలరీల్లో వేచి ఉంటారని, వారిందరికీ సకల సౌకర్యాలు కల్పించాలని టిటిడి గిగిదీ అదనపు 22 చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఆదేశించారు. భద్రత పరంగా, గ్యాలరీల్లోకి ప్రవేశించే సమయంలో ఇంకా పలు ప్రాంతాల్లో భక్తుల రద్దీని నియంత్రించేందుకు రియల్టైమామానిటరింగ్ చేయాలని సూచించారు. వీలైనంతవరకు యాత్రికులకు సురక్షితమైన ప్రజారవాణావ్యవస్థను వినియోగించుకోవాలని భక్తులకుఆయన విజప్తి చేశారు. బ్రహ్మోత్సవాల్లో భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, రద్దీని క్రమబద్ధీకరించడం, పార్కింగ్ అంశాలపై సోమవారం సాయంత్రం అన్నమయ్యభవనంలో తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, టిటిడి సివిఎస్ మురళీకృష్ణ, తిరుమల అదనపుఎస్పీ రామకృష్ణ,డిఎస్పీదీళి విజయశేఖర్ తో కలసి టిటిడి విజిలెన్స్, తిరుమల పోలీసు అధికారులతో టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి సమీక్షించారు.435 బస్సులు నడస్తున్నాయని మాఢవీదుల్లోని గ్యాలరీల్లో 1.80 లక్షలమంది నుండి 2లక్షలమంది వరకు భక్తులు వేచివుంటారన్నారు. వారందరికీ కూర్చునే సదుపాయం ఉందని,ఎలాంటి అసౌకర్యం కలగకుండా వాహనసేవలను తిలకించేందుకు వీలుగా >>2

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు గుడ్ న్యూస్

>>ధరఉంటుంది. అయితే, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇసుకను టన్నుకు రూ.1,200 మాత్రమే వసూలు చేసి, ఈ ప్రత్యేక బజార్ల ద్వారా అందించడం జరుగుతోంది. ఈ వ్యత్యాసం ద్వారా ప్రతి టన్ను ఇసుకకు లబ్ధిదారులు రూ.1,400 నుండి రూ.1,900 వరకుఆదా చేసుకోగలుగుతున్నారు, ఇది ఒక్క ఇంటి నిర్మాణానికి చాలాగణనీయమైన పొదుపుగా మారుతుంది. ఇది లబ్ధిదారులపై నేరుగా ఆర్థిక భారాన్ని తగ్గిస్తుంది. పారదర్శకత మరియు అదనపు ఆర్థిక ప్రోత్సాహకాలు అక్రమాలను నియంత్రించడానికి మరియు పారదర్శకతనునిర్ధారించడానికి, ప్రభుత్వం లబ్ధిదారుల ఆధార్‌కార్డులను ఈ పథకంతో అనుసంధానం చేయడం ప్రారంభించింది. ఈ ప్రక్రియను పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు నేరుగా వారి బ్యాంక్ ఖాతాలలోకి ఆర్థిక సహాయం జమ చేయబడుతుంది. అదనంగా, సిమెంట్ మరియు స్టీల్ వంటి ప్రధాన నిర్మాణ సామగ్రిపై జీఎస్టీ 28నుండి 10కి తగ్గించబడింది. ఈ పన్ను తగ్గింపు వల్ల, సిమెంట్ బస్తాకు సుమారు రూ.35 మరియు స్టీల్ టన్నుకు రూ.550 వరకు లబ్ధిదారులు ఆదా చేసుకోగలుగుతారు. మొత్తంగా, ఒక ఇంటి నిర్మాణం పూర్తి వరకు ఒక లబ్ధిదారుడికి రూ. 7,000 వరకు మొత్తం పొదుపు అవకాశం ఉంది, ఇది ప్రభుత్వం యొక్క సహాయ పథకాలనుప్రభావవంతంగాచేస్తుంది.

## ఏపీలో అదనంగా 185 వైద్యసేవలు

>> గత ప్రభుత్వం వాటిని విడివిడిగా చూపించింది. దీనికి బదులుగా వాటిని జ్వరాలు అన్న కేటగిరీలో చేర్చడం జరిగింది. నూతన పథకం క్రింద ప్రభుత్వాసుపత్రులకు అదే రీతిన గుండెకు సంబంధించిన రైట్ హార్ట్ కేథటరైజేషన్, లెఫ్ట్ హార్ట్ కేథటరైజేషను (స్టెంట్‌వేయడం) ఒకే కేటగిరీ కింద నూతన బీమా పథకంలో చేపడతారు. ఈ విధంగా సారూప్యత కలిగిన 319 రకాల వైద్యసేవలను 133 రకాలుగా వర్గీకరించారు. ఉన్నత వైద్యుల బృందం క్షుణ్ణంగా అధ్యయనం చేసి నూతన వర్గీకరణను సూచించింది. వివిధ ప్రభుత్వాసుపత్రులల్లో ఏర్పాటు చేయబడిన మౌలిక సదుపాయాలు, అందుబాటులో ఉన్న వైద్యసిబ్బందిని దృష్టిలో పెట్టుకుని, వాటిని పూర్తి స్థాయిలో వినియోగించుకునే దిశగా155 రకాల వైద్యసేవలను అదనంగా నూతన పథకం క్రింద ప్రభుత్వాసుపత్రులకు కేటాయించడం జరిగింది. ఎక్కువ సంఖ్యలో జరిగేగర్భాశయ తొలగింపు, ఎపెండిక్స్ తొలగింపు, ఇ. యన్. టి సేవలను ఈ కేటగిరీలో చేర్చారు. మిశ్రమ విధానంలో అత్యంత అరుదుగా అవలంబించే థైమస్ గ్లాండ్ తొలగింపు, చిన్నప్రేగు మొదటి భాగం (డియోడినమ్) తొలగింపు వంటి 197 రకాల వైద్యసేవలక డా. యన్. టి. ఆర్ ట్రస్టు ద్వారా చెల్లింపులు జరుగుతాయి. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన మిశ్రమ విధానంలో అందరికీ ఆరోగ్య బీమా పథకం కింద రాష్ట్రంలో 1.63 కోట్ల లబ్ధిదా రుల కుటుంబాలకు సంవత్సరానికి రూ. 2.5 లక్షల మేరకుఇన్సూరెన్స్ కంపెనీద్వారాబీమాకల్పిస్తారు. ఇందులో మొదటిసారిగా పేదరిక రేఖకు పైనవున్న 20 లక్షల ఏ.పి.యల్ కుటుంబాలకు కూడా ఆరోగ్య బీమాలభిస్తుంది. ఉద్యోగస్తులకు, పాత్రికేయులకు ప్రత్యేక ఆరోగ్యసేవల పథకాలు అమల్లో ఉన్నాయి. ప్రస్తుతం డా. యన్. టి. ఆర్ వైద్యసేవ కింద ఉచితంగా వైద్యం పొందుతున్న 1.43కోట్ల కుటుంబాలకు రూ. 2.5 లక్షలు దాటి రూ. 25 లక్షల వరకు అయ్యే ఖర్చును డా. ఎన్టి. ఆర్. వైద్య ట్రస్టు ద్వారా ప్రభుత్వమే భరిస్తుంది.

## ఆరోగ్యశ్రీ, ఈహెచ్‌ఎస్ సేవలు బంద్

>> చేస్తామని హామీ ఇచ్చింది. దీంతో ఆస్పత్రులు తమ సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేసినప్పటికీ, 15 రోజులు గడిచినా ప్రభుత్వం నుంచి పూర్తిస్థాయి చర్యలు లేకపోవడంతో ఇప్పుడు సేవల నిలిపివేతను అమలు చేస్తున్నారు. 100 కోట్లు విడుదల సెప్టెంబర్ 15న ఆరోగ్యశ్రీ ట్రస్టు కొన్ని ఆస్పత్రులకు100 కోట్లను విడుదల చేసింది. కానీ ఆసుపత్రుల యాజమాన్యాల అభిప్రాయం ప్రకారం, ఇది పేరుకుపోయిన బకాయిల ముందు చాలా తక్కువ. అందువల్ల మొదట ప్రకటించిన నిర్ణయానికే ఆసుపత్రులు కట్టుబడి ఉన్నాయని తేల్చి చెప్పాయి. పేద రోగుల ఆందోళన–ఈ పరిణామాలతో వేలాది మంది ఆరోగ్యశ్రీ లబ్ధిదారులు గందరగోళానికి లోనవుతున్నారు. అత్యవసర చికిత్సలు, సర్జరీలు, మరియు ప్రాణాపాయ పరిస్థితుల్లో ఉన్న వారు ఏం చేయాలన్న భయంతో ఉన్నారు. ప్రభుత్వ వైద్య సేవలు సరిపోని సందర్భాల్లో, ప్రైవేట్ ఆసుపత్రులే ఆశ్రయం కావడంతో ఇప్పుడు వారి పరిస్థితి మరింత విషమంగా మారింది.

## రెండు తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు

>> మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా భారీ వర్ష సూచనలుఏపీలో వచ్చే నాలుగు రోజుల పాటు విస్తృతంగా వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. మంగళవారం భారీ వర్షాల ప్రాంతాలు:కడప, అన్నమయ్య, చిత్తూరు ఈ జిల్లాల్లో పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశముంది. తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే జిల్లాలు:శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అల్లూరి సీతారామరాజు, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీ సత్యసాయి, తిరుపతి అన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే సూచనలు ఉన్నాయని ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. జనం అప్రమత్తంగా ఉండాలివర్షాల తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, జలభారం అధికంగా ఉన్న ప్రాంతాలకు వెళ్లకూడదని వాతావరణ శాఖ అధికారులు సూచిస్తున్నారు. పాడేరోలు, లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలు సురక్షిత ప్రదేశాలకు తరలుకోవాలని సూచిస్తున్నారు.

### వీధిదీపాలు సర్పంచ్లకే నిర్వహణ బాధ్యత వారికే అప్పగింత

>> సీఎంకు నివేదించింది. గతంలో ఉన్న ఏజెన్సీ కాంట్రాక్టు ముగియటంతో ఇప్పుడు చాలాచోట్ల లైట్లు వెలగటం లేదని, నిర్వహణ కూడా సరిగా జరగలేదని అధికారులు నివేదించారు. కోర్ అర్బన్ సిటీ పరిధిలో జీహెచ్‌ఎంసీతో పాటు కొత్తగా చేరిన కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, గ్రామాలన్నింటిని పరిగణనలోకి తీసుకొని ఎస్‌ఈడీ లైట్ల అవసరాన్ని అంచనా వేయాలని సీఎం ఆదేశించారు. ఎస్‌ఈడీ లైట్లతో పాటు కంట్రోల్ బాక్స్ ల ఏర్పాటు కొత్తగా ఎస్‌ఈడీ లైట్ల ఏర్పాటు, నిర్వహణకు టెండర్లు పిలవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

## సంక్షేమం అంటే దానం కాదు సాధికారతకు మార్గం

>> చేసింది. దీనిపై ఏం చేయాలనే అంశంపై ఆలోచన చేస్తున్నాం. అలాగే ప్రైవేటు రంగంలోనూ జాబ్స్ జాబ్స్ వచ్చేలా పెట్టుబడులు ఆకర్షిస్తున్నాం. జిల్లాల్లో యువతకు ఉద్యోగాలు వచ్చేలా జాబ్ మేళాలు ఏర్పాటు చేయాలి. అని ముఖ్యమంత్రి వివరించారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం స్త్రీ శక్తి విజయవంతమైంది. ఈవీ బస్సులతో ఖర్చు తగ్గుతుంది. కమర్షియల్ కాంప్లెక్సుల నిర్మాణం, కార్గో ద్వారా ఆర్టీసీ ఆదాయం సమకూర్చుకోవచ్చు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పథకం ద్వారా ఏటా రూ.33 వేల కోట్ల వ్యయం చేస్తున్నాం. అక్టోబరు 1వ తేదీన 3 లక్షల మంది ఆటో డ్రైవర్లకు రూ.15 వేల ఆర్థిక సాయం చేస్తాం. అని చంద్రబాబు పేర్కొన్నారు. విజయవాడలో హజ్ హౌస్ త్వరలోనే పూర్తి వడ్డెర్లకు క్వారీల్లో రిజర్వేషన్లు పెట్టడంతో పాటు సీనరేజీలో మినహాయింపు ఇస్తాం. ఇమామ్, మోజన్లకు కూడా గౌరవవేతనం ఇస్తున్నాం. విజయవాడలో హజ్ హౌస్ త్వరలోనే పూర్తి అవుతుంది. హజ్ యాత్రికులకు రూ. 1లక్ష ఆర్థిక సాయం చేస్తున్నాం. మసీదుల నిర్వహణకు నెలకు రూ.5 వేలు ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నాం. కన్యకాపరమేశ్వరి ఆత్మార్పణ దినాన్ని రాష్ట్ర కార్యక్రమంగా నిర్వహిస్తున్నాం. అన్ని దేవాలయ ట్రస్ట్ బోర్డుల్లోనూ బ్రాహ్మణులకు చోటు కల్పించాం. నిర్మాణరంగంలో వర్కర్ల సంక్షేమం కోసం కూడా బోర్డు ఏర్పాటు చేస్తున్నాం. మత్స్యకారుల సేవలో భాగంగా వేట నిషేధశాశ్వత కుల ధృవీకరణ పత్రం కూడా త్వరలోనే జారీ చేస్తున్నాం. అల్లూరి సీతారామరాజు పేరును భోగాపురం ఎయిర్ పోర్టుకు పెడతాం. కల్లుగీత కార్మికులకు మద్యందుకాణాల్లో రిజర్వేషన్లు కల్పించాం. తోట చంద్రయ్య, అమర్నాథ్ గౌడ్, డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్యలపై విచారణకు ఆదేశించాం. మత్స్యకారుల సేవలో భాగంగా వేట నిషేధ సమయంలో రూ.20 వేలు ఇస్తున్నాం. ఎవరికీ అన్యాయం జరక్కుండా ఎస్సీ వర్గీకరణను కూడా విజయవంతంగా పూర్తి చేశాం. డ్రైవర్ల సాధికారిక సంస్థ ఏర్పాటు చేసే అంశం పరిశీలిస్తున్నాం. నాయీ బ్రాహ్మణులకు రూ.25 వేల చొప్పున వేతనం ఇస్తున్నాం. అర్చకులకు గౌరవ వేతనం రూ.15 వేలకు పెంచాం. అసంపూర్తిగా ఉన్న కాపు భవనాలను వేద విద్యార్థులకు రూ.3 వేలు ఇస్తున్నాం. జర్నలిస్టులకు ఇళ్లస్థలాల కేటాయించే అంశంపై త్వరలోనేనిర్ణయంతీసుకుంటాం. అసంపూర్తిగా ఉన్న కాపు భవనాలను పూర్తి చేసేలా కార్యాచరణ చేస్తున్నాం. ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారిని అదుకునేందుకు కార్యాచరణ చేపట్టాం. రజకులకు దోబీ ఘాట్లు, షెడ్లు, ఇస్త్రీ చేయడానికి ఆధునిక మౌలిక వసతులు కల్పించాలి. 200 యూనిట్లు హ్యాండ్లూమ్కు, 500 యూనిట్లు పవర్ లూమ్స్ ఉన్నవారికి ఉచితంగా విద్యుత్ ఇస్తున్నాం.

### బ్రహ్మోత్సవాల్లో రోజువారీగా 2లక్షల మంది భక్తులకు వాహనసేవలు

>> ఏర్పాట్లు చేస్తున్నట్లు అదనపు ఇఒ వెల్లడించారు. 4,200మంది పోలీసులు, 1,500మంది విజిలెన్స్ సిబ్బందితో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లుచేస్తున్నట్లు తెలిపారు. కమాండ్ కంట్రోల్ సిస్టమ్ ద్వారా రద్దీనియంత్రణ చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. తిరుమలకు ఆర్టీసి 435 బస్సులు నడస్తున్నాయని, దీనిద్వారా1.60 లక్షలమంది భక్తులను తిరుమలకు తీసుకువచ్చి తిరుపతికి చేర్చడం జరుగుతుందన్నారు. 23 పార్కింగ్ఎ ప్రాంతాలను వాహనాల పార్కింగ్ కోసంసిద్ధంచేస్తున్నట్లుతెలిపారు.

### 2026 మార్చి నాటికి 2.93 లక్షల సౌర విద్యుత్తు

>> కు నెలకు 200 యూనిట్లు ఉచితంహెయిర్ కటింగ్ సలోన్లకు నెలకు 200 యూనిట్లు ఉచితం రైతులకు రోజుకు 9 గంటల ఉచిత విద్యుత్ సరఫరాడిస్కంలు 2,93,587 వ్యవసాయ పంప్‌సెట్లను సోలార్‌కి మార్చేందుకు టెండర్లు పిలిచాయి. దీని ద్వారా 1,163 మెగావాట్ల కొత్త సోలార్ సామర్థ్యం ఏర్పడనుంది. ఈ ప్రాజెక్టు మార్చి 2026 నాటికి పూర్తవుతుందని అంచనా. భారత ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో రూఫ్‌టాప్9 సోలార్ ప్రాజెక్టులు కూడా వేగంగా అమలవుతున్నాయి. తిరుపతి జిల్లాలోని నారావారిపల్లె, చిత్తూరు జిల్లాలోని నాడిమూరు ప్రాంతాల్లో పైలట్ ప్రాజెక్టులు విజయవంతమయ్యాయి. రాష్ట్రంలో మొత్తం రూఫ్‌టాప్ సోలార్ సామర్థ్యం 393 మెగావాట్లకు చేరింది. జిల్లాల వారీ విద్యుత్ వినియోగం2026 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికానికి విద్యుత్ వినియోగ గణాంకాలు ఇలా ఉన్నాయి:తిరుపతి జిల్లా–1,448 గిగావాట్లు (అత్యధికం) విజయనగరం జిల్లా–1,032 గిగావాట్లు (రెండవ స్థానం)గుంటూరు జిల్లా - 923 గిగావాట్లు (మూడవ స్థానం)ఈ గణాంకాలు రాష్ట్రంలోని పారిశ్రామిక, ఆర్థిక కార్యకలాపాల పెరుగుదలని ప్రతిబింబిస్తున్నాయి. విద్యుత్ వినియోగం రాష్ట్ర ఆర్థిక ప్రగతికి కీలక సూచికగా నిలుస్తోందని అధికారులు పేర్కొన్నారు.

## రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలి :బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు



హైదరాబాద్, సెప్టెంబర్16:రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయాలని కోరుతూ ప్రైవేట్ మేనేజ్మెంట్ అసోసియేషన్ల కాలేజీలు బంద్కు బిజెపి మద్దతు ఇస్తుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. కాలేజీలకు భారీగా బకాయిలు పెరగడంతో, ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితులు ఎదురయ్యాయి. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ కాలేజీలు తాత్కాలికంగా మూసివేయాల్సిన పరిస్థితికి వచ్చాయి. ఇది రాష్ట్ర ప్రభుత్వ చర్య వల్ల ఏర్పడిన పరిస్థితి అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు, రూ.8 వేల కోట్లు పైగా ఉన్నప్పటికీ, రెండేళ్లుగా ఒక్క పైసా ఒక్క పైసా కూడా విడుదల చేయడం లేదని, ఫీజు రీయింబర్మెంట్ లేకపోవడంతో ప్రైవేట్ కాలేజీలు ప్రొఫెసర్లు, లెక్చరర్స్, టీచర్లకు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ప్రభుత్వం గత ఆరు నెలలుగా ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలతో మాట్లాడుతూ మేమ త్వరలో పరిష్కారం చేస్తాం” అని చెప్పినా, ఇప్పటి వరకు ఎటువంటి స్పష్టమైన నిర్ణయం గానీ పెండింగ్ బకాయిలు విడుదల చేయలేదన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ విద్యార్థులకు రూ.5లక్షల విద్యాభరోసా కార్డులు ఇస్తామని నాగ్దానం చేసింది. కానీ ఈ నాగ్దానం ఇప్పటి వరకు అమలుకావడం లేదన్నారు. విద్యా వ్యవస్థను కాపాడాల్సిన బాధ్యత తెలంగాణ ప్రభుత్వం మీదే ఉన్నప్పటికీ, ప్రస్తుతం ఉన్న వ్యవస్థ మరింత కూలిపోయే పరిస్థితికి లోనవుతుందని అన్నాడు. ఉస్మానియా విశ్వవిద్యాలయానికి వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ. 1000 కోట్లు నిధులు ఇస్తామని వాగ్దానం చేశారు. కానీ రాష్ట్రంలో పరిస్థితి రిటైర్డ్ టీచర్లకు పెన్షన్లు కూడా కవ్వని పరిస్థితి దాపురించింది. భారతీయ జనతా పార్టీ ప్రైవేట్ మేనేజ్మెంట్స్ తీసుకున్న నిర్ణయాన్ని పూర్తిగా మద్దతు పలుకుతుందన్నారు. కొత్త యూనివర్సి టీలకు కనీసం భవన నిర్మాణాలు చేయకపోవడం సబబుకాదు. ఇప్పటికైనా అవసరమైన మేరకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. విద్యా వ్యవస్థను కాపాడడం రాష్ట్ర ప్రభుత్వ ప్రదాన బాధ్యత అన్నారు. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, కొత్త భవనాల నిర్మాణం వేగవంతం చేయాలన్నారు.

## రేవంత్.. ఇంతకన్నా చేతకానితనం ఉంటుందా..? కేటీఆర్



హైదరాబాద్, సెప్టెంబర్16: తెలంగాణలో చోటుచేసుకున్న టన్నెల్ ఘటనపై మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన ఆరుగురి మృతదేహాలను ఇప్పటివరకు బయటకు తీయలేకపోవడం ప్రభుత్వ పరిపాలనా వైఫల్యమని ఆయన మండిపడ్డారు. బాధిత కుటుంబాలు కన్నీటి పర్యంతమవుతున్న సమయంలో, ప్రభుత్వం మాత్రం సీరియస్‌గా వ్యవహరించక పోవడం విచారకరమనిపేర్కొన్నారు. హైదరాబాదు నాలా ఘటన కేటీఆర్ తన విమర్శల్లో హైదరాబాద్‌లో నాలాలో కొట్టుకుపోయిన ముగ్గురు వ్యక్తుల సంఘటనను కూడా ప్రస్తావించారు. మూడు రోజులు గడిచినా వారి డెడ్ బాడీలను గుర్తించలేకపోవడం ఎంతటి నిర్లక్ష్యానికి నిదర్శనమని ప్రశ్నించారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వ యంత్రాంగం ఎక్కడ పని చేస్తోందని ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాల ఆవేదన తమ ఆప్తులను కనీసం చివరి చూపు చూసుకోలేని పరిస్థితి ఎంత భయంకరమో బాధిత కుటుంబాల ఆవేదనలో కనిపిస్తోంది. ఆ బాధను ప్రభుత్వం వినిపించడం లేదా? అని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ విషాద ఘటనల్లో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు న్యాయం చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం స్పష్టమని ఆయన విమర్శించారు.



## డ్రగ్స్ కేసుల్లో చిక్కుకున్న విదేశీయులను వెనక్కి పంపనున్న కేంద్రం

గుంటూరు, సెప్టెంబర్13: కేంద్ర ప్రభుత్వం మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై కఠిన చర్యలు ప్రారంభించి, డ్రగ్స్ కేసుల్లో చిక్కుకున్న సుమారు 16,000 మంది విదేశీ పౌరులను బహిష్కరించేందుకు నిర్ణయం తీసుకుంది. ఈకు నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్‌సీబీ) సమర్పించిన నివేదిక ఆధారంగా కేంద్ర హోం మంత్రిత్వ శాఖ శ్రీకారం చుట్టింది. డ్రగ్స్ స్మగ్లింగ్, రవాణా వంటి నేరారోపణలు ఎదుర్కొంటున్న విదేశీ పౌరులను గుర్తించి, వారి జాబితాను ఎన్‌సీబీ విదితీ సిద్ధం చేసింది. ఇది ఇటీవల మాదకద్రవ్యాల నియంత్రణ కోసంచేపట్టిన అత్యంత పెద్దచర్యలలోఒకటిఅని అధికారులు పేర్కొన్నారు. కొత్తగా అమల్లోకి వచ్చిన వలస చట్టంబహిష్కరణకు గురికానున్న విదేశీయుల్లో బంగ్లాదేశ్, ఫిలిప్పీన్స్, మయన్మార్, మలేషియా, ఘనా, నైజీరియా వంటి దేశాల పౌరులుఉన్నారు. ఈవారి ప్రస్తుత ఇక్కడి ఆధిపత్యం దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఉన్న డిటెన్షన్ కేంద్రాల్లో ఉంది. కొత్తగా అమల్లోకి వచ్చిన వలస చట్టం నిబంధనల ప్రకారంవీరిని తమస్వదేశాలకు పంపేప్రక్రియత్వరలో ప్రారంభించనున్నారు. కేంద్రం సూచించిన విధంగా సంబంధిత ఏజెన్సీలు, డిపార్ట్మెంట్లు తక్షణమే చర్యలు తీసుకుంటున్నాయి, తద్వారా మాదకద్రవ్యాల అక్రమ వలసాలపై కఠిన నియంత్రణ అమలుకు వస్తుందని అధికారులు చెప్పారు.

## జనవరి నుంచి ఎక్కడా చెత్త కనిపించకూడదు - సీఎం



విజయవాడ, సెప్టెంబర్16:ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర ప్రజలకు శుభ్రతపై కొత్త ఆవశ్యకతను గుర్తు చేశారు. అక్టోబర్ 2వ తేదీ వరకు ‘స్వచ్ఛతా హీ సేవ’ కార్యక్రమాన్ని అన్ని జిల్లాల్లో అమలు చేయాలని ఆయన కలెక్టర్లకు ఆదేశించారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంలో ఈ ఉద్యమం ప్రారంభం కావడం ప్రత్యేకత. గ్రామీణ, పట్టణ ప్రాంతాలన్నింటినీ క్రమబద్ధంగా శుభ్రపరచి, ఆరోగ్యకర వాతావరణం సృష్టించడం దీని ప్రధాన లక్ష్యం. చెత్త పారవేసే అలవాటు మార్చుకోవాలి ముఖ్యమంత్రి స్పష్టంగా హెచ్చరించారు. ఇంట్లోని చెత్తను రోడ్లపై లేదా కాలువల్లో వేయడం చాలా ప్రమాదకరం. ఇలాంటి నిర్లక్ష్యపు అలవాట్లు కాలువల ప్రవాహానికి అడ్డుపడి వర్షాకాలంలో వరదలు, కాలుష్యం, వ్యాధుల వ్యాప్తికి దారితీస్తాయి. ప్రతి పౌరుడు స్వచ్ఛతను తమ బాధ్యతగా తీసుకోవాలని, ఇంటి వద్దనే చెత్తను వర్గీకరించి సక్రమంగా పారవేయాలనిసూచించారు. మ్యాజిక్‌డ్రెయిన్లు–ఆధునిక పరిష్కారం గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో దిది రోడ్ల నిర్మాణం జరిగినా, డ్రెయిన్ల వ్యవస్థ తగినస్థాయిలో లేకపోవడం ప్రజలుఎదుర్కొంటున్న ప్రధాన సమస్యగా ఉంది. దీన్ని అధిగమించడానికి సీఎం చంద్రబాబు మ్యాజిక్ డ్రెయిన్లు నిర్మించాలని ఆదేశించారు. ఇవి ఆధునిక సాంకేతికతతో రూపొందించబడి, వర్షపు నీటిని వేగంగా మళ్లించేలా సహకరిస్తాయి. దీని ద్వారా నీరు నిల్వ ఉండే సమస్య తగ్గిపోతుంది. స్వచ్ఛతా హీ సేవ కేవలం కొన్నిరోజులు కొనసాగించాల్సిన ఉద్యమం కాదని, జనవరి నుంచి రాష్ట్రంలో ఎక్కడా చెత్త కనిపించకుండా చూడాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గ్రామాలు, పట్టణాలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచే విధంగా అధికార యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలు, అధికారులు కలిసికట్టుగా పనిచేస్తేనే శుభ్రమైన ఆంధ్రప్రదేశ్ సాధ్యమని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు.

## అమెరికాలోని నేరస్థులపై కఠిన చర్యలు: ట్రంప్ హెచ్చరిక

వాషింగ్టన్, సెప్టెంబర్16: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అక్రమ వలసదారుల విషయమై కొత్త హెచ్చరికలు చేస్తూ, ఇతర దేశాల ఖాళీలకు నేరస్థులను పంపే తన ప్రభుత్వ విధానాన్ని ప్రస్తావించారు. చెప్పిన ప్రకారం, అమెరికాలోకి అక్రమంగా ప్రవేశించి అక్కడనేరాలకు పాల్పడుతున్న వారినిగెలిచే విధంగా స్వదేశానికి కాకుండామూడోదేశాలకుఉగాండా, ఎస్వతిని, సౌత్ సూడాన్ వంటి దేశాల జైళ్లలో ఉంచే చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ వ్యాఖ్యల్ని ట్రంప్ డల్లాస్‌లో జరిగిన భారత సంతతికి సంబంధించిన నాగమల్లయ్య హత్యతో సంబంధించి చేశారు. హంతకుడిగా నిర్ధారించిన యోర్డానిస్ కోబోస్ మార్టినెజ్ క్యూబా పౌరుడని, అతను అప్పుడే అమెరికాకు అక్రమంగా వచ్చి పూర్వపు క్రైమ్‌ల కారణంగా జైలెక్కిన వ్యక్తి అయినప్పటికీ విడుదలై తిరిగి నేరానికి పాల్పడ్డాడనీ, ఇది బైడెన్ ప్రభుత్వ నెమ్మదైన లేదా అసమర్థ వర్తనల కారణంగానే జరిగిందని ట్రంప్ ఆరోపించారు. ట్రంప్ మాట్లాడుతూ ట్రంప్ ప్రత్యేకంగా చట్టాలను బలంగా అమలు చేయకపోతే ఇలాంటి వ్యక్తులు బయటకు రానే ఉంటారని, ఈ పరిస్థితిని నివారించేందుకు తన ప్రభుత్వం తీసుకుంటున్న కఠిన చర్యలని స్పష్టం చేశారు. ఆయన టపాల ద్వారా లేదా డిపోర్టేషన్ ద్వారా నేరస్థులను చేర్చేందుకు ప్రయత్నించినప్పటికీ కొంతమంది దేశాలు ఒప్పుకోకపోవడంతో, అలాంటి పరిస్థితుల్లో మూడో దేశాలకు పంపిణీ చేయడం ఒక ప్రత్యామ్నాయం అని పేర్కొన్నారు. ట్రంప్ మాట్లాడుతూ, అమెరికాలోకి వచ్చి మళ్లీ నేరాలకు పాల్పడి ప్రజలకు హానికరంగా మారే విదేశీ నేరస్థులకు ఇలాంటి శిక్ష విధించడం ద్వారా భవిష్యత్‌లో ఇదేవిధంగా జరిగే అవకాశాలను తగ్గించాలని ఇష్టపడుతున్నట్లు వ్యక్తం చేశారు.

## దేశం పరువు తీస్తున్న అమెరికాలోని ఇండియన్ స్టూడెంట్స్

వాషింగ్టన్, సెప్టెంబర్16: పరాయిదేశంలో ఎంతోజాగ్రత్తగా ఉండాల్సి వస్తుంది. అక్కడి చట్టాలను, విధానాలను తప్పనిసరిగా మనం గౌరవించాల్సిందే. అప్పుడే అక్కడ మనం మనుగడను సాగించగలం. అలాకాకుండాపరాయిదేశంలోకానీ పనులుచేస్తే పోయేది మనదేశం పరువే. అసలే అమెరికాలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వలసదారులను తగ్గించే ఉద్దేశంతో వీసాలపై భారీ కఠిన నియమాలను తీసుకొస్తున్నారు. సాధ్యమైనంతవరకు విదేశీయుల రాకను అరికట్టేందుకు ట్రంప్ తనశక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారు. ఇందులో ఏమాత్రం అక్రమంగా నడచుకున్నవారిని వెంటనే సొంతదేశాలకు పంపేందుకు వెనుకాడడం లేదు. ఇలాంటి పరిస్థితిలో అమెరికాలో ఉంటున్న భారతీయులు చాలా జాగ్రత్తగా ఉండాలి. అలాకాకుండా ఎవరూ చూడడం లేదని, దొంగతనాలకు పాల్పడి, పోలీసులు అరెస్టు వరకు వెళ్తే, పోయే పరువు ఎవరిది? మనదేశం పరువేకదా! చదువు, ఉన్నత ఉద్యోగాల కోసం విదేశాలకు వెళ్తున్న భారతీయుల సంఖ్య నానాటికి పెరిగి పోతున్నది. మరి అక్కడ ఎంత పద్ధతిగా జీవించాలి? ఇటీవల అమెరికా షాపింగ్ మాల్స్‌లో చోరీలు చేస్తున్న భారతీయులు తరచూ పట్టుపడుతూ, దేశం పరువు తీస్తున్నారు. తాజాగా ఓ యువతి అమెరికాలోని కొన్ని షాపింగ్ మాల్స్ లో చోరీలకు పాల్పడినట్లు తేలడంతో ఆమెను అక్కడి పోలీసులు అరెస్టు చేశారు. దీంతో ఆమె తనను విడిచిపెట్టాలని పోలీసులను వేడుకుంటున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్గా మారింది. ఆ యువతి ఇప్పటికే పలు షాపింగ్ మాల్స్ లలో ఇదేవిధంగా దొంగతనం చేసినట్లుగా పోలీసులు నిర్ధారించి, ఆ యువతిని అరెస్టు చేశారు. పోలీసులకు దొరికిపోయిన మరో ఇద్దరు యువతులు అమెరికాలోని ఒక షాప్లో దొంగతనం చేస్తూ ఇద్దరు భారతీయ విద్యార్థినులు దొరికిపోయారు. వారిని షాప్ యజమాని రెడ్ హ్యాండెడ్గా



పట్టుకున్నారు. తమకు కావాల్సిన వస్తువులను తీసుకొని బిల్లు కట్టకుండా వెళ్లిపోతుండగా షాపు యజమాని వారిని పట్టుకున్నాడు. పోలీసులకు సమాచారం ఇవ్వగా వారు దోపిడికి పాల్పడ్డారని నిర్ధారించుకుని అధికారులు అరెస్టు చేశారు. ఇది సామాజిక మాధ్యమాల్లో వైరల్గా మారింది. భారతీయులూ మీరు ఏ ఉద్దేశంతో విదేశాలకు వెళ్లారో మర్చిపోయి. అక్కడ అక్రమాలు, అన్యాయాలకు పాల్పడితే అది మీ కెరీర్ జీవితాలకే కాదు, దేశానికి చెడ్డపేరు తెచ్చిన వారుగా మిగులుతారు. తస్మాద్ జాగ్రత్త.



## బస్ టికెట్ ధరకే విమాన ప్రయాణం

హైదరాబాద్, సెప్టెంబర్16: ఇండిగో ఎయిర్‌లైన్స్ విమానప్రయాణాన్ని మరింతచవకగా అందించేందుకు గ్రాండ్ రన్‌అవే ఫెస్ట్” పేరుతో ప్రత్యేక సేల్‌ను ప్రకటించింది. దేశీయ మార్గాల్లో వన్‌వే టికెట్లుకేవలం రూ.1,299 నుంచే అందుబాటులోఉంచగా, అంతర్జాతీయ ప్రయాణాలకు రూ.4, 599 నుంచే ధరలు ప్రారంభమవుతాయని తెలిపింది. ఇక బిజినెస్‌క్లాస్‌లో ప్రయాణించాలనుకునేవారు కనీసంరూ.9,999 చెల్లించాల్సి ఉంటుంది. ఈ ఆఫర్ సెప్టెంబర్ 15న ప్రారంభమై 21 వరకు కొనసాగనుంది. ఆ సమయంలో బుక్ చేసుకున్న టికెట్లతో ప్రయాణికులు వచ్చే ఏడాది జనవరి7నుంచి మార్చి31మధ్యలో ప్రయాణించేందుకు అవకాశం ఉంటుంది. సాధారణంగా బస్ లేదా రైలు టికెట్ ధరలతో సమానంగా ఉండే ఈ విమాన రాయితీలు సాధారణ ప్రజలకు ప్రయాణాన్ని మరింత సులభతరం చేస్తాయని సంస్థ ప్రకటించింది. మొబైల్ యాప్ లేదాతెలుగు రాష్ట్రాల ప్రయాణికులకు ప్రత్యేకంగా కడప హైదరాబాద్, కడప, విజయవాడ, హైదరాబాద్ సేలం, జగదల్‌పూర్‌హైదరాబాద్ వంటి రూట్లలో ఈఆఫర్‌ను అందుబాటులో ఉంచారు. అదనంగా దేశవ్యాప్తంగా పలు ఇతర మార్గాల్లో కూడా ఈ రాయితీలు వర్తిస్తాయని ఇండిగో వెల్లడించింది. ప్రయాణికులు ఈ ప్రత్యేక ఆఫర్ టికెట్లను ఇండిగో అధికారిక వెబ్‌సైట్, మొబైల్ యాప్ లేదా వాట్సాప్ నంబర్ +91 7065145858 ద్వారా బుక్ చేసుకోవచ్చని సంస్థ స్పష్టం చేసింది. టికెట్లతో పాటు యాడ్‌ఆన్స్ (అదనపు సేవలు)పైన కూడా రాయితీలు లభిస్తాయని ప్రకటించింది. ఈప్రత్యేక ఫెస్ట్ విమాన ప్రయాణాన్ని అందరికీ చేరువ చేసే ప్రయత్నంలో భాగమని ఇండిగో ఎయిర్‌లైన్స్ వెల్లడించింది.

## ఎంజీబీఎస్‌లో కొత్త పాస్‌పోర్ట్ కార్యాలయం

>> రాయదుర్గం పాత ముంబయి రోడ్డులోని సిరి బిల్డింగ్‌లోకి మార్చారు. మంగళవారం నుంచి ఈ రెండు కేంద్రాలు తమ కొత్త ప్రదేశాల నుంచి పూర్తిస్థాయిలో సేవలను అందిస్తాయని అధికారులు స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో పాస్‌పోర్ట్ సేవల విశేషాలు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, పాస్‌పోర్ట్‌ల జారీలో హైదరాబాద్ దేశంలోనే ఐదోస్థానంలో ఉందనితెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా మొత్తం ఐదు పాస్‌పోర్ట్ సేవా కేంద్రాలు ప్రజలకుసేవలందిస్తున్నాయని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఅసదుద్దీన్ ఒవైసీ, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, హైదరాబాద్ కలెక్టర్ దాసరి హరిచందన తదితరులు పాల్గొన్నారు.



## ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ చార్జీల పెంపు



**న్యూఢిల్లీ,సెప్టెంబర్16:** ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ ఇకపై మరింత భారంగా మారబోతోంది. ప్రభుత్వం తాజాగా డెలివరీ ఛార్జీలపై 18 జీఎస్టీ విధించడానికి నిర్ణయం తీసుకుంది.ఈ కొత్త నిబంధన సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి వస్తుంది. స్విగ్గీ,జొమాటో,మ్యాజిక్‌పిన్ వంటి ప్రముఖ ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా ఆర్డర్ చేసే వినియోగదారులు ఇకపై అదనపు చార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. ఉదాహరణకు, డెలివరీఛార్జీ రూ.50అయితే,దానిపై 18 జీఎస్టీ అంటే మరో రూ.9 అదనంగా చెల్లించాలి.దీంతో మొత్తం డెలివరీ ఛార్జీ రూ.59 అవుతుంది.బిల్లు మరింత పెరగనుందిఇప్పటికే వినియోగదారులు ఆహారపు ధరపై 5 జీఎస్టీ చెల్లిస్తున్నారు. కానీ ఇప్పటివరకు డెలివరీ ఛార్జీలకు పన్ను నుంచి మినహాయింపు ఉండేది.ఇప్పుడు ఆమినహాయింపును తొలగించి డెలివరీ సర్వీసులను కూడా పన్ను పరిధిలోకి తీసుకువచ్చారు.కంపెనీలు ఇప్పటికే ప్లాట్‌ఫామ్ ఫీజు పేరుతో రూ.5 నుంచి రూ.10 వరకు వసూలు చేస్తున్నాయి.ఈ కొత్త జీఎస్టీ భారంతో వినియోగదారుల బిల్లు మరింత పెరగనుంది.ముఖ్యంగా చిన్న ఆర్డర్లు చేసేవిద్యార్థులు,సామాన్య ప్రజలపై ఈప్రభావం ఎక్కువగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.పండుగ సీజన్‌లో ఈనిర్ణయం వినియోగదారులకు ఇబ్బందికరంగా మారనుంది.



## అయ్యో.. నదిలో కొట్టుకుపోయిన ట్రాక్టర్ పదిమంది గల్లంతు

**డెహ్రాడూన్,సెప్టెంబర్16:**ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌లో ఘోర ఘటన చోటుచేసుకుంది.భారీ వర్షాల కారణంగా ఉప్పొంగి ప్రవహిస్తున్న నదిలో ఓ ట్రాక్టర్ కొట్టుకుపోయింది.ట్రాక్టర్‌లో ఉన్న పదిమంది కూలీలు నదిని దాటుతున్న సమయంలో మధ్యలో ట్రాక్టర్ మొరాయించడంతోపరిస్థితి విపరీతంగామారింది. నీటి ప్రవాహం ఉధృతంగా ఉండటంతో కూలీలు భయాందోళన కుగురై,సాయం కోసం చేతులు ఊపుతూ,కేకలు వేస్తూ ప్రయత్నించారు.ఆ ఘట్టానికి సంబంధించిన షాకింగ్‌వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.పరుగులు తీశారు.ఒడ్డున ఉన్న గ్రామస్థులు నిస్సహాయంగా సంఘటనను చూస్తుండగా,కూలీల కుటుంబ సభ్యులురోదిస్తూ నది ఒడ్డున పరుగులు తీశారు.తమ వారిని పాడాలనుకున్నప్పటికీ,నీటిప్రవాహం ఉధృతంగా ఉండటంవల్ల పదిమంది కూలీలు గల్లంతయ్యారు.గ్రామస్థులు ఈ సంఘటనలో వారిలో ఎవరూ మెలవలేదని భావిస్తున్నారు.ఈ దారుణ ఘటన స్థానికులలో గట్టితన కలిగించి, పెద్దగా ఆందోళన కలిగించింది.

## తదుపరి దర్యాప్తుకు సిద్ధం.. సుప్రీంకోర్టు తెలిపిన సీబీఐ



**హైదరాబాద్,సెప్టెంబర్16:** దివంగత మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు దర్యాప్తులో ఒకకీలక పరిణామం చోటుచేసుకుంది.ఈ కేసులో తదుపరి దర్యాప్తును చేపట్టడానికి తాము సంసిద్ధంగా ఉన్నామని కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) సుప్రీంకోర్టుకు తెలియజేసింది. పిటిషనర్లు కోరుతున్నట్లుగా విచారణను కొనసాగించడానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, అయితే దీనిపై న్యాయస్థానం నుంచి స్పష్టమైన ఆదేశాలు అవసరమని సీబీఐ పేర్కొంది.తదుపరి విచారణకు సిద్ధంగా ఉన్నాం: సీబీఐ మంగళవారం ఈకేసు విచారణ సుప్రీంకోర్టు ముందుకు వచ్చింది.సీబీఐ తరపున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్.వి. రాజు వాదనలు వినిపించారు.ఈ కేసులో దర్యాప్తును మరింత కొనసాగించాలని పిటిషనర్ల తరపు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా కోరారు. దీనిపై స్పందించిన సీబీఐ,కోర్టు ఆదేశాలు జారీ చేస్తే విచారణ కొనసాగింపునకు తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేసింది.2019లో జరిగిన వివేకానందరెడ్డి హత్యోదంతం అప్పట్లో తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర సంచలనం సృష్టించింది.ఈ కేసు దర్యాప్తులో జాప్యం జరుగుతోందని,పూర్తిస్థాయిలోన్యాయం జరగలేదనిపిటిషనర్లు ఆరోపిస్తున్నారు.ఈ నేపథ్యంలోనే వారు సుప్రీంకోర్టును ఆశ్రయించారు.ఇప్పుడు సుప్రీంకోర్టు తీర్పుపై ఉత్కంఠ సీబీఐ తన సన్నద్ధతను స్పష్టం చేయడంతో,ఇప్పుడు అందరి దృష్టి సుప్రీంకోర్టు తీర్పుపైనే నిలిచింది. దర్యాప్తు కొనసాగింపునకు న్యాయస్థానం గ్రీన్ సిగ్నల్ ఇస్తుందా లేదా అనే విషయంపై ఉత్కంఠ నెలకొంది. ఈ కేసులో కోర్టు వెలువరించబోయే తీర్పు ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మరోసారి చర్చనీయాంశంగా మారే అవకాశం ఉంది.

# ఆ అవమానమే సూపర్‌స్టార్ చేసింది



**టాలీవుడ్,సెప్టెంబర్12:** జీవితంలో అగ్రస్థానానికి ఎదిగిన వారిని చూస్తే,వారికృషి,పట్టుదల,కష్టాలే మొదటగుర్తుకు వస్తాయి. కానీ ఆ కృషికి అసలు బలంగానిలిచేది గతంలో ఎదుర్కొన్నఅవమానం. ఆ అవమానాన్నే అడుగుల మెట్లుగా మార్చుకుని ముందుకు సాగినవారే విజయపథంలో నిలిచారు. అలాంటి వారిలో దక్షిణ భారత సినీ మహారాజు రజనీకాంత్ ఒకరు.అనేకదశాబ్దాలుగా రజనీకాంత్ వెండితెరపై తనకంటూ ప్రత్యేక స్థానాన్ని దక్కించుకున్నారు.కొత్త తరహా హీరోలు వస్తూ,విజయాలు సాధిస్తూనే ఉన్నా,రజనీ క్రేజ్ మాత్రం తగ్గలేదు.సాధారణంగా హీరో వయస్సు పెరిగే కొద్దీ మార్కెట్ తగ్గిపోతుంది.కానీ రజనీ విషయంలో మాత్రం దీనికి విరుద్ధంగా,వయసుతో పాటు ఆయన క్రేజ్ మరింత పెరిగింది. ఈ స్థాయికి రావడానికి ఒక అవమానం ఆయన జీవితాన్ని మలిచిందని అంటారు. కష్టాలు, కసి, కృషిరజనీని అగ్రస్థానానికి చేర్చిన స్ఫూర్తిదాయక గాథ కెరీర్ ప్రారంభ దశలో రజనీ ఒక సినిమా షూటింగ్‌కు వెళ్లినప్పుడు నిర్మాత అతనిపై విమర్శనాత్మక వ్యాఖ్యలు చేశాడు.దర్శకుడు అడ్వాన్స్ ఇవ్వమని చెప్పగానే నిర్మాత కోపంగా,ఆయనేమైనా సూపర్‌స్టారా? అంటూని రాకరించాడు.ఈమాటలు రజనీమనసుకు గాఢంగా తగిలాయి. ఆ అవమానం ఆయనలో కసిరగిలించింది. తానుకారుకొనాలి,సూపర్‌స్టార్ అనిపించు కోవాలని నిశ్చయించుకున్న రజనీ,ఆ కసితో కేవలం మూడేళ్లలోనే 36సినిమాలు పూర్తిచేశారు.ఈవిషయాన్ని సీనియర్ దర్శకుడు నందం హరిశ్చంద్ర రావు ఒక ఇంటర్వ్యూలో వెల్లడించారు.

# ఓటీటీలో బిగ్ క్రైమ్ థ్రిల్లర్ తమిళ మూవీ

**కోలీవుడ్,సెప్టెంబర్16:** ఊపిరి బిగబట్టి చూసే తమిళ క్రైమ్ థ్రిల్లర్ ఇంద్ర-ఇప్పుడు ఓటీటీలో! కోలీవుడ్‌లో క్రైమ్ థ్రిల్లర్ జోనర్ హవా కొనసాగుతూనే ఉంది.ఆ ట్రెండ్‌ను కొనసాగిస్తూ వచ్చిన తాజా చిత్రం ఇంద్ర.శబరీశ్ నంద దర్శకత్వం వహించిన ఈ సినిమాలో వసంత్ రవి, మెహ్రీన్, అనికా సురేంద్రన్, సునీల్ ప్రధాన పాత్రల్లో నటించారు. జైలర్‌లో రజనీ కుమారుడి పాత్ర పోషించిన వసంత్ రవి ఇందులో హీరోగా కనిపించనున్నారు. విలక్షణమైన పాత్రలను ఎంచుకుంటూ వెళ్తున్న సునీల్ ఈ సినిమాలో నెగెటివ్ షేడ్స్‌తో కూడిన రోల్ చేశారు.థియేటర్లలో ఆగస్టు 22న విడుదలైన ఈ చిత్రం ఇప్పుడు ఓటీటీ ప్రేక్షకులను పలకరించడానికి సిద్ధమవుతోంది. సెప్టెంబర్ 19 నుంచి సన్ నెక్స్ట్ మరియు టెంట్ కొట్టా ఓటీటీల్లో స్ట్రీమింగ్ కానుంది.అతని చూపు ఎలా పోయింది? కథలో హీరో ఒక పోలీస్ ఆఫీసర్. అనుకోని సంఘటన కారణంగా అతను సస్పెండ్ అవుతాడు, అదే సమయంలో చూపు కోల్పోతాడు. జీవితంలో కష్టాల మధ్య గడుపుతుండగా అతని భార్య హత్యకు గురవుతుంది.ఈ కేసు ఎన్నో మలుపులు తిరుగుతుండగా అంధుడైన ఆ పోలీస్ ఆఫీసర్ స్వయంగా రంగంలోకి దిగుతాడు.అతని చూపు ఎలా పోయింది? భార్యను హత్య చేసింది ఎవరు? ఇన్వెస్టిగేషన్ ఎలా సాగింది?అనే ఆసక్తికరమైన మలుపులతో కథ ముందుకు సాగుతుంది.




# ఫిడే గ్రాండ్ స్విస్ టైటిల్ గెలుచుకున్న భారత గ్రాండ్ మాస్టర్




**విజయవాడ,సెప్టెంబర్16:** భారత చెస్ రంగం ఎప్పటినుంచో కొత్త కొత్త విజయాలను అందుకుంటూ వస్తోంది.ఈ క్రమంలో తమిళనాడుకు చెందిన గ్రాండ్‌మాస్టర్ వైశాలి రమేష్‌బాబు తాజాగా మరో చారిత్రక ఘనతను సాధించారు. స్విట్జర్లాండ్‌లో జరిగిన ఫిడే గ్రాండ్ స్విస్ టోర్నమెంట్‌లో ఆమె అపూర్వ ప్రతిభను ప్రదర్శించి, వరుసగా రెండోసారి విజేతగా నిలిచారు.ఈ టోర్నమెంట్‌ను రెండు సార్లు గెలుచుకున్న మొదటి మహిళా క్రీడాకారిణిగా వైశాలి పేరు చెస్ చరిత్రలో స్వర్ణాక్షరాలతో నిలిచిపోనుంది.కోనేరు హంపి, దివ్య దేశ్‌ముఖ్ తర్వాత క్యాండిడేట్స్ టోర్నమెంట్ కు అర్హత సాధించిన మూడో భారత మహిళా క్రీడాకారిణిగా ఆమె నిలిచారు.ఈ అద్భుత విజయం సాధించిన వైశాలికి భారత ప్రధాని నరేంద్ర మోడీ అభినందనలు తెలిపారు. తనఎక్స్(గతంలో ట్విట్టర్) ఖాతాలో మోడీ ఇలా రాసుకొచ్చారు.అద్భుతమైన ఘనత.రమేష్‌బాబు వైశాలికి అభినందనలు.ఆమె పట్టుదల,అంకితభావం ఆదర్శనీయం.ఆమె భవిష్యత్ ప్రయత్నాలకు శుభాకాంక్షలు."అని ప్రధాని మోడీ రాశారు.భారత చెస్ రంగం ఎప్పటినుంచో కొత్త కొత్త విజయాలను అందుకుంటూ వస్తోంది.ఈ క్రమంలో తమిళనాడుకు చెందిన గ్రాండ్‌మాస్టర్ వైశాలి రమేష్‌బాబు తాజాగా మరో చారిత్రక ఘనతను సాధించారు. స్విట్జర్లాండ్‌లో జరిగిన ఫిడే గ్రాండ్ స్విస్ టోర్నమెంట్‌లో ఆమె అపూర్వ ప్రతిభను ప్రదర్శించి, వరుసగా రెండోసారి విజేతగా నిలిచారు.ఈ టోర్నమెంట్‌ను రెండు సార్లు గెలుచుకున్న మొదటి మహిళా క్రీడాకారిణిగా వైశాలి పేరు చెస్ చరిత్రలో స్వర్ణాక్షరాలతో నిలిచిపోనుంది.కోనేరు హంపి, దివ్య దేశ్‌ముఖ్ తర్వాత క్యాండిడేట్స్ టోర్నమెంట్ కు అర్హత సాధించిన మూడో భారత మహిళా క్రీడాకారిణిగా ఆమె నిలిచారు.ఈ అద్భుత విజయం సాధించిన వైశాలికి భారత ప్రధాని నరేంద్ర మోడీ అభినందనలు తెలిపారు. తనఎక్స్ (గతంలోట్విట్టర్) ఖాతాలో మోడీ ఇలా రాసుకొచ్చారు.అద్భుతమైన ఘనత.రమేష్‌బాబు వైశాలికి అభినందనలు. ఆమె పట్టుదల, అంకితభావం ఆదర్శనీయం. ఆమె భవిష్యత్ ప్రయత్నాలకు శుభాకాంక్షలు."అని ప్రధాని మోడీరాశారు.ఈఅద్భుతమైన విజయానికి చాలాచాలాఅభినందనలు.ప్రధాని మోడీతో పాటు వైశాలి తమ్ముడు, ప్రముఖ గ్రాండ్ మాస్టర్ ఆర్.ప్రజ్ఞానంద కూడా తన సోదరిని అభినందించారు. ప్రజ్ఞానంద ఎక్స్ వేదికగా ఇలా రాసుకొచ్చారు."అక్కా.. నాకు మీరు సాధించిన విజయంతో చాలా గర్వంగా ఉంది.ఫిడే మహిళల గ్రాండ్ స్విస్ గెలవడం ఒక అద్భుతమైన విజయం.టోర్నమెంట్ అంతటా మీరు చూపించిన ఆత్మవిశ్వాసం, సంకల్పం నిజంగా స్ఫూర్తిదాయకం. ఈ అద్భుతమైన విజయానికి చాలా చాలా అభినందనలు."అని ప్రజ్ఞానంద శుభాకాంక్షలు తెలిపారు.ఓపెన్ సెక్షన్‌లో భారత స్టార్ ఆటగాడు అర్జున్ ఎరిగైసి తన చివరి గేమ్‌ను విన్సెంట్ కేమర్‌తో డ్రా చేసుకున్నాడు, దీంతో అతడు క్యాండిడేట్స్‌లో స్థానం దక్కించుకోలేకపోయాడు. ఈ సెక్షన్‌లో అనీష్ గిరి, జర్మన్ గ్రాండ్ మాస్టర్ మథియాస్ బ్లూబామ్ క్యాండిడేట్స్‌కు అర్హత సాధించారు.

# ఏబీసీ జ్యూస్ తాగితే ఎన్ని లాభాలో

పండ్లు,కూరగాయల జ్యూస్‌లలో పోషకాలు, విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి అనేక రకాల ప్రాణాంతక వ్యాధుల నుంచి మనల్ని కాపాడతాయి. ఫ్రూట్ జ్యూస్ లు అందరూ తాగుతారు. కానీ.. వాటికంటే ఏబీసీ జ్యూస్ మరింత మంచిదని నిపుణులు చెబుతున్నారు. ప్రతి ఒక్కరూ రోజూ ఏబీసీ జ్యూస్ తాగాలని డైటీషియన్లు సూచిస్తున్నారు. ఈ జ్యూస్‌లో శరీరానికి కావాల్సిన పోషకాలు పుష్కలంగా ఉన్నాయి.ఏబీసీ జ్యూస్ తాగడం వల్ల శరీరం హైడ్రేటెడ్‌గా ఉంటుంది. హిమోగ్లోబిన్ స్థాయిలు మెరుగుపడతాయి. దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదం తగ్గుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఉదయం ఖాళీ కడుపుతో ఈ జ్యూస్ తాగితే శరీరం శుభ్రపడుతుంది. బరువు తగ్గాలనుకునే వారికి ఏబీసీ జ్యూస్ చాలా ఉపయోగపడుతుంది. ఇందులో కేలరీలు తక్కువగా ఉంటాయి. క్యారెట్‌లో ఉండే పొటాషియం, ఫైబర్ కడుపు నిండినట్లు ఉంచుతాయి.ఏబీసీ జ్యూస్ తాగితే ఎన్ని లాభాలో ఏబీసీ జ్యూస్ తాగితే ఎన్ని లాభాలో..ఈ జ్యూస్‌లో ఉండే విటమిన్లు, ఖనిజాలు చర్మం సాగే గుణాన్ని తగ్గిస్తాయి. ముఖంపై వచ్చే వృద్ధాప్య సంకేతాలను తగ్గిస్తాయి. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడానికి, మీ గట్ ఆరోగ్యాన్ని కాపాడటానికి కూడా ఉపయోగపడుతుంది. ఏబీసీ జ్యూస్ తాగడం వల్ల చర్మం మెరుస్తుంది. జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది. ఇది జీవక్రియను పెంచడానికి, ప్రేగు కదలికలను క్రమబద్ధీకరించడానికి,మలబద్ధకం తగ్గించడానికి ఉపయోగపడుతుంది. ఇందులో ఉండే క్యారెట్లు మీ కళ్ళను ఆరోగ్యంగా ఉంచుతాయి.అయితే,ఈ జ్యూస్ తాగడం వల్ల చాలా లాభాలు ఉన్నప్పటికీ, కొంతమందికి ఇది హానికరం కావచ్చు. అందుకే ఎవరైనా కొత్తగా ప్రయత్నించేవారు, ఏవైనా మందులు వాడుతున్న వారు డైటీషియన్ సలహా మేరకు ఈ జ్యూస్ తాగడం మీకు మంచిది.ఏబీసీరసంప్రయోజనాలు?జ్యూస్ అనేది మూడు తాజా పదార్థాలైన ఆపిల్, బీట్‌రూట్ మరియు క్యారెట్ నుండి తయారైన సహజ మిశ్రమం దాని ప్రకాశవంతమైన రంగు మరియు మృదువైన రుచికి ప్రసిద్ధి చెందిన ఈ జ్యూస్ తరచుగా చర్మం,కాలేయం



మరియు కంటి ఆరోగ్యానికి మద్దతు ఇవ్వడానికి ఉపయోగించబడుతుంది. ఇది క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మీ శరీరం ప్రయోజనం పొందగల ముఖ్యమైన పోషకాలతో నిండి ఉంటుంది.ఏబిసి రసం మెదడుకు మంచిదా?జ్యూస్ మెదడు పనితీరును మెరుగుపరచడంలో మరియు వేగవంతమైన ప్రతిస్పందన కోసం నరాల కనెక్షన్‌లను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. దీని సాధారణ వినియోగంతో వివరాలపై దృష్టి మరియు శ్రద్ధ కూడా పెరుగుతుంది.మీరు చేపట్టాలని నిర్ణయించుకున్న అన్ని రోజువారీ కార్యకలాపాలు మరియు పనులలో, మీరు వేగంగా ఆలోచించగలరు మరియు మెరుగ్గా పనిచేయగలరు రసందుష్ప్రభావాలు? జ్యూస్ వల్ల కలిగే కొన్ని దుష్ప్రభావాలు ఇక్కడ ఉన్నాయి. ఇది ఉబ్బరం, గ్యాస్ మరియు మలబద్ధకం వంటి జీర్ణశయాంతర సమస్యలను కలిగిస్తుంది అరుదుగా ఉన్నప్పటికీ, జ్యూస్ కొంతమంది వ్యక్తులలో అలెర్జీ ప్రతిచర్యలకు కారణం కావచ్చు. డయాబెటిస్ ఉన్నవారు జ్యూస్ తీసుకునేటప్పుడు వారి రక్తంలో చక్కెర స్థాయిలను పర్యవేక్షించాలి.

# వివేకా హత్య కేసు..సునీతకు సుప్రీంకోర్టు కీలక సూచన

**న్యూఢిల్లీ,సెప్టెంబర్16:**మాజీ మంత్రి వైఎస్ వివేకానంద ఒడ్డి హత్య కేసు విచారణలో ఒక కీలక మలుపు చోటుచేసుకుంది. ఈ కేసులో తదుపరి విచారణ కొనసాగించాలా లేదా అనే అంశంపై నిర్ణయం తీసుకునే అధికారాన్ని సుప్రీంకోర్టు ట్రయల్ కోర్టుకు అప్పగించింది. నిందితులకు మంజూరు చేసిన బెయిల్‌ను రద్దు చేయాలని కోరుతూ వివేకా కుమార్తె సునీతారెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌లపై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఈ కీలక ఆదేశాలు జారీ చేసింది.సుప్రీంకోర్టు ఆదేశాలు, తదుపరి ప్రక్రియ విచారణ కొనసాగింపు ఆవశ్యకతను తెలియజేస్తూ, రెండు వారాల్లోగా ట్రయల్ కోర్టులో కొత్తగా ఒక పిటిషన్ దాఖలు చేయాలని సుప్రీంకోర్టు డాక్టర్ సునీతారెడ్డికి సూచించింది.ఆ పిటిషన్‌ను స్వీకరించిన నాటి నుంచి 8 వారాల్లోగా దానిపై ఒక నిర్ణయం తీసుకోవాలని ట్రయల్ కోర్టును ఆదేశించింది. ట్రయల్ కోర్టు ఈ విషయంపై స్పష్టత ఇచ్చేంత వరకు నిందితుల బెయిల్ రద్దు పిటిషన్లపై తాము విచారణ చేపట్టబోమని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది.విచారణ సందర్భంగా సునీతారెడ్డి తరఫు న్యాయవాదులు,ఈ కేసులో మరిన్ని ఆధారాలు వెలుగులోకి రావాల్సి ఉందని, అందువల్ల తదుపరి విచారణ అవసరమని కోర్టుకు తెలిపారు.

## రామ్ గోపాల్ వర్మపై మరోసారి కేసు నమోదు

**న్యూఢిల్లీ,సెప్టెంబర్13:** వివాదాలకు ఎప్పుడూ దూరం కాని దర్శకుడు రామ్ గోపాల్ వర్మ మళ్లీ ఒక కొత్త సమస్యలో చిక్కుకున్నారు. తరచూ తన వ్యాఖ్యలతో, కొన్నిసార్లు సినిమాలతో వార్తల్లో నిలిచే ఆర్జీవీపై రిటైర్డ్ ఏపీఎస్ అధికారిణి అంజనా సిన్హా క్రిమినల్ కేసు వేశారు. 2022లో విడుదలైన దహనం వెబ్ సిరీస్ లో తన గుర్తింపును అనుమతి లేకుండా ఉపయోగించారని ఆమె ఆరోపిస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఈ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు వెబ్ సిరీస్ నిర్మాత రామ్ గోపాల్ వర్మతో పాటు దర్శకుడిపై కూడా కేసు నమోదు చేశారు. మహిళల గౌరవానికి భంగం కలిగించడం,నకిలీ పత్రాల సృష్టి,పరువు నష్టం కలిగించడం,నేరపూరిత కుట్ర వంటి ఆరోపణల కింద ఐపీసీ509,468,469,500,120సెక్షన్లు



పెట్టారు.ఈ సంఘటనపై ఇప్పటివరకు ఆర్జీవీ స్పందించకపోయినా,ఆయనపై గతంలోనూ పలు కేసులు నమోదైన విషయం తెలిసిందే. మరోసారి కొత్త కేసు నమోదు కావడంతో ఈ ఘటన ఆయనకు తాజా వివాదంగా మారింది.

## హీరో ఉపేంద్ర ప్రియాంక ఫోన్లు హ్యాక్, సైబర్ నేరాలపై హెచ్చరిక




**న్యూఢిల్లీ,సెప్టెంబర్13:**సైబర్ నేరాలు రోజు రోజుకి పెరుగుతున్నాయి. సాధారణ ప్రజలతో పాటు సెలబ్రిటీలు కూడా సైబర్ కేటుగాళ్ల బారిన పడుతున్నారు. తాజాగా కన్నడ స్టార్ ఉపేంద్ర,ఆయన భార్య ప్రియాంక ఫోన్లు హ్యాక్ అయ్యాయి.ఈ విషయాన్ని స్వయంగా ఉపేంద్ర సోషల్ మీడియా ద్వారా తెలిపారు. తమ పేరుతో ఎవరైనా ఫోన్ చేసి డబ్బులు అడిగినా,లేదా మెసేజ్ చేసినా స్పందించవద్దని విజ్ఞప్తి చేశారు. అంతేకాదు, ఈ ఘటనపై పోలీసులు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.హ్యాకింగ్ ఎలా జరిగింది?ప్రియాంక ఉపేంద్ర ఆన్లైన్‌లో ఆర్డర్ చేసిన వస్తువుకు సంబంధించి సోమవారం ఉదయం ఒక ఫోన్ కాల్ వచ్చింది. డెలివరీ కోసం కొన్ని హ్యాష్ ట్యాగ్‌లు,ఓటీపీలు ఎంటర్ చేయాలని చెప్పారు.ఆ తర్వాత ఆమె ఫోన్ హ్యాక్ అయ్యింది. కొంతసేపటి తర్వాత ఉపేంద్ర ఫోన్ కూడా హ్యాక్ అయిందని ఆయన తెలిపారు.ప్రజలకు హెచ్చరిక తమ నంబర్ల నుంచి వచ్చే మెసేజ్‌లు, సోషల్ మీడియా అకౌంట్ల నుంచి వచ్చే రిక్వెస్టులను పట్టించుకోవద్దని, డబ్బు అడిగినా నమ్మవద్దని ఉపేంద్ర రిక్వెస్ట్ చేశారు. సైబర్ నేరాల పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఉపేంద్ర-తెలుగు ప్రేక్షకులతో అనుబంధంకన్నడ హీరో అయినా ఉపేంద్రకి తెలుగులో మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది.తి,రా,ఉపేంద్ర,బుద్ధిమంతుడు వంటి సినిమాలతో తెలుగు ప్రేక్షకుల గుండెల్లో స్థానం సంపాదించుకున్నారు.ఆయన కన్యాదానం,ఒకే మాట, నీతోనే ఉంటాను,టాస్ వంటి తెలుగు స్ట్రెయిట్ చిత్రాల్లో నటించారు.అల్లు అర్జున్ హీరోగా వచ్చిన సన్నాఫ్ సత్యమూర్తి మూవీలో కీలక పాత్ర పోషించారు. ఇటీవల తెలుగులో గని సినిమాలో కనిపించారు.అలాగే,కూలీ సినిమాలో స్పెషల్ రోల్ చేశారు. ప్రస్తుతం రామ్ పోతినేని హీరోగా తెరకెక్కుతున్న ఆంధ్రా కింగ్ తాలూకా సినిమాలో ఉపేంద్ర నటిస్తున్నారు. ఇందులో ఆయన ఒక సూపర్ స్టార్ క్యారెక్టర్ పోషిస్తున్నారు.

# మహమ్మద్ సిరాజ్‌కి ప్రతిష్టాత్మక ఐసీసీ అవార్డు




**న్యూఢిల్లీ,సెప్టెంబర్16:**టీమిండియా ప్రధాన వేగవంత బౌలర్, హైదరాబాద్ డీఎస్పీగా పనిచేస్తున్న మహమ్మద్ సిరాజ్ మరోసారి తన ప్రతిభను నిరూపించుకున్నాడు. ఇంగ్లండ్ జట్టుతో జరిగిన ఐదు టెస్టుల అండర్సన్‌సచిన్ ట్రోఫీ సిరీస్‌లో అతను చూపిన అద్భుత బౌలింగ్ ప్రదర్శనతో అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) గుర్తింపు లభించింది. ఆగస్టు నెలకు గాను "ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్" అవార్డును సిరాజ్ దక్కించుకోవడం తెలుగు ప్రజలకు గర్వకారణం అయింది.ఈ సిరీస్‌లో భారత జట్టు మొదటి నుంచీ కష్టతర పరిస్థితులను ఎదుర్కొన్నప్పటికీ, సిరాజ్ తన దూకుడు బౌలింగ్‌తో మ్యాచ్‌లను సజీవంగా ఉంచాడు. మొత్తం ఐదు టెస్టులను ఆడిన అతను 23 వికెట్లు తీయడం ద్వారా భారత బౌలర్లలో అగ్రస్థానంలో నిలిచాడు. పేస్, లైన్‌లెంగ్త్ నియంత్రణ, సవాలును ఎదుర్కొనే ధైర్యం సిరాజ్ బౌలింగ్‌లో స్పష్టంగా కనిపించాయి.ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డు రావడం ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డు రావడం సిరాజ్‌కు ఇదే తొలిసారి. ఓవరాల్‌గా ఈ ఘనతను అందుకున్న 9వ బ్యాటర్‌గా సిరాజ్ నిలిచాడు. అతని కన్నా ముందు రిషభ్ పంత్, భువనేశ్వర్ కుమార్, రవిచంద్రన్ అశ్విన్, శ్రేయస్ అయ్యర్, విరాట్ కోహ్లీ, శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్, జస్‌ప్రీత్ బుమ్రా ఈ అవార్డ్ అందుకున్నారు. ఇందులో శుభ్‌మన్ గిల్ ఒక్కడే నాలుగు సార్లు ఈ అవార్డు అందుకోగా.. బుమ్రా, అయ్యర్ రెండేసి సార్లు స్వీకరించారు.అంతర్జాతీయ క్రికెట్‌లో 30 రోజుల్లో మూడు ఫార్మాట్లలో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన ఆటగాళ్లను ఈ అవార్డ్‌కు నామినేట్ చేస్తారు. ఆ తర్వాత ఆన్‌లైన్ ఓటింగ్ ద్వారా విజేతను నిర్ణయిస్తారు. ప్రతి నెల ఐసీసీ ఈ అవార్డ్ ప్రకటిస్తుంది. భారత్ మినహా మరే జట్టు కూడా ఇన్ని అవార్డ్స్ గెలుచుకోలేదు. ఈ ఏడాది ఈ అవార్డ్ అందుకున్న నాలుగో భారత ఆటగాడు సిరాజ్. ఫిబ్రవరి, జూలైలో గిల్, మార్చిలో శ్రేయస్ అయ్యర్ ఈ అవార్డు స్వీకరించారు.అవార్డు అందుకోవడం ప్రత్యేక గౌరవంఈ అవార్డు అందుకోవడంపై సిరాజ్ సంతోషం వ్యక్తం చేశాడు."ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డు అందుకోవడం ప్రత్యేక గౌరవం. అండర్సన్ టెండూల్కర్ ట్రోఫీ మరిచిపోలేని సిరీస్. నేను ఆడిన అత్యంత ఉత్కంఠమైన సిరీస్‌ల్లో ఇది ఒకటి. ముఖ్యంగా ఈ సిరీస్‌లో భారత విజయంలో కీలక పాత్ర పోషించినందుకు గర్వంగా ఉంది.ప్రత్యర్థి గడ్డపై వారి టాప్ క్లాస్ బ్యాటింగ్ లైనప్‌కు బౌలింగ్ చేయడం సవాల్ అయినప్పటికీ.నా అత్యుత్తమ ప్రదర్శనను కనబర్చాను.ఈ అవార్డ్ క్రెడిట్ నా సహచర ఆటగాళ్లతో పాటు సపోర్ట్ స్టాఫ్‌ది. వారి ప్రోత్సాహం, నాపై ఉంచిన నమ్మకం నన్ను ముందుకు నడిపించాయి. నేను భారత జెర్సీ ధరించిన ప్రతీసారి నా అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చేందుకు ప్రయత్నిస్తాను,అని సిరాజ్ పేర్కొన్నాడు.

# పోలీసులకు దొరికిన ఉన్నత అధికారి ..ఇంటి నిండా నోట్ల కట్టలే



అవినీతి ఆరోపణలతో అస్సాంలోని ఓ ఉన్నతాధికారి ఇంట్లో సోదాలు నిర్వహించిన సీఎం స్పెషల్ విజిలెన్స్ సెల్ అధికారులు భారీగా నగదు, బంగారం, వజ్రాలను స్వాధీనం చేసుకున్నారు. అస్సాం సివిల్ సర్వీసెస్ అధికారిణి నూపుర్ బోరా నివాసంలో ఈ తనిఖీలు జరిగాయి. ఈ ఘటన రాష్ట్రంలో సంచలనం సృష్టించింది. బ్యాగుల నిండా నోట్ల కట్టలు, బంగారం, వజ్రాలు కనిపించడంతో అధికారులు విస్మయానికి గురయ్యారు.సోదాల్లో బయటపడిన అక్రమాలు సోదాల్లో రూ.90 లక్షల నగదు, కోటి రూపాయలకు పైగా విలువైన బంగారం, వజ్రాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మొత్తం దాదాపు రూ.2 కోట్లు ఉంటుందని అంచనా. ప్రస్తుతం కామ్రూప్ జిల్లాలోని గోరోయిమారిలో సర్కిల్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న నూపుర్ బోరాను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఆమెపై భూ కుంభకోణం, ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణలపై విచారణ కొనసాగుతోంది.2019లో అస్సాం సివిల్ సర్వీసెస్‌లో చేరిన నూపుర్ బోరా, బార్పేట జిల్లాలో సర్కిల్ ఆఫీసర్‌గా ఉన్నప్పుడు లంచంగా భూమిని తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.ఈ కారణంగా గత ఆరు నెలలుగా ఆమెపై నిఘా ఉంచారు. ఆమెతో కలిసి పనిచేసిన లాట్ మండల్ సురాజిత్ దేకా నివాసంలో కూడా అధికారులు సోదాలు నిర్వహించారు.